నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 23. 2024 | www.navatelangana.com

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన కుక్కింద మల్లేష్ భార్య సరోజ (28) ఇద్దరు పిల్లలు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయింది. సందర్భంగా అతని క్లాస్ మేట్లు అందరూ కలిసి మల్లేష్‌కు రూ.90వేల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు హరలింగం, ముది రాజ్ రమేష్ గౌడ్, అంజి తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ ను అవమానించిన అమిత్‌షా రాజీనామా చేయాలి

నవతెలంగాణ- నవాబ్ పేట

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే తన కేంద్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నల్ల బ్యాచ్‌లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల హక్కుల కోసం పనిచేశారన్నారు. మహిళా హక్కుల కోసం కార్మికుల హక్కుల కోసం దేశంలో ఉన్న సబ్బండ వర్గాలలో ఉన్న పేదల కోసం భారత రాజ్యాంగంలో సమాన హక్కులు పొందాలని తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత ఆ మహనీయని కించపరిచే విధంగా పార్లమెంటు సాక్షిగా మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఆంజనేయులు, రమేష్ ,కరుణాకర్ ,దేవయ్య, పొన్నాల కుమార్ ,రామస్వామి ,పవన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు ఖాజామైనోద్దీన్ మృతి



నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన ఖాజామైనోద్దీన్ తెలంగాణ తొలిదశ ,మలిదశ ఉద్యమ కారుడిగా నవాబ్‌పేట మండలంలో వివిధ నిరసన, ఆందోళన కార్యక్రమా లలో పాల్గొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పా టుకు మం డలం నుంచి కీలక పాత్ర పోషించారు.మండల కో ఆప్షన్ మెంబర్ గా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరి ంచాలని పోరాడారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురికావడం వల్ల ఆదివారం తుదిశ్వాస విడిచారు.ఈ సందర్భంగా ఖాజామైనోద్దీన్ మృతి పట్ల పలువురు ప్రముఖులు నేతలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఆయన ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఘనంగా గుడిసెల వెంకటస్వామి వర్ధంతి



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం మాజీ కేంద్ర మంత్రివర్యులు గుడిసెల వెంకటస్వామి వర్ధంతిని నిర్వహించారు.కార్యక్రమంలోఎంపీడీవో మచ్చేందర్, పంచాయతీ కార్యదర్శి కె. జ్ఞానేశ్వర్, నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీకి భాస్కర్ రాజీనామా



నవతెలంగాణ- మిడ్జిల్

బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో బీసీ రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం చేసింది నిరసిస్తూ బీజేపీ మండల నాయకులు మామిడి మాడ భాస్కర్ ఆదివారం బీజేపీ పార్టీకి రాజీనామా చేసి మండల అధ్యక్షులు పంపించినట్లు ఆయన తెలిపారు. తెలం గాణ ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా జేఏసీ కన్వీనర్‌గా పనిచేసి రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీలో చేరానని తెలిపారు.బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని బీసీల అందరిని ఐక్యం ఏక తాటిపైకి తీసుకువచ్చి రాజాధికారం ద్వారానే బీసీలకు సామాజిక న్యాయం కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలిపారు.బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని కోరారు.

అవయవ దానంపై అవగాహన అందరికీ అవసరం

- అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

అవయవ దానాలపై అవగాహన ముఖ్యమని నేత్ర, శరీర, అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ లోని రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరం లో ఆ సంఘ జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ వర్మ అధ్యక్షతన జరిగిన జిల్లా అవగాహన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మరణానంతరం నేత్ర, శరీర, అవయవదానాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి తమ మరణానంతరం ఆయా అవయవాలను తప్పనిసరిగా దానం చేసేలా సంకల్పం తీసుకోవాలన్నారు.ఐక్యవేదిక డైరెక్టర్ కె. మల్లారెడ్డి మాట్లాడుతూ.. జీవిస్తూ రక్తదానం.. మరణిస్తూ నేత్ర, దేహ, అవయవ దానాలు చేయాలని కోరారు. మరణానంతరం 9 గంటల లోపు నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపునిద్దామని వారన్నారు. శరీర దానం చేసి భావి వైద్యుల వైద్య విద్యకు ఉపయోగపడదాం అనేవారు సూచించారు. అభాగ్యులకు ప్రాణం పోద్దాం, ఇది సామాజిక బాధ్యతగా భావించి, నేత్ర అవయవ శరీర దానాలను కుటుంబ సాంప్రదాయంగా చేసుకుందామని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవ సంఘాలు తమ తమ కార్యక్రమాలు చేస్తూనే నేత్ర, శరీర దాతల సంఘానికి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి నేత్ర, శరీర, అవయవ దానం పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో జిల్లా మండల గ్రామస్థాయిలో తమ తమ సిబ్బందికి వైద్య ఆరోగ్య సలహాలతో పాటు నేత్ర శరీర అవయవ దానంపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ నేత్ర వైద్యులు, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ అవయవ దానాన్ని మించిన దానం లేదని, వైద్య విద్యార్థుల పరీక్షల కోసం ప్రతి ఒక్కరూ అవయవ దానం,శరీర దాన కార్యక్రమానికి ముందుకు రావాలని తెలిపారు. గౌరవఅతిథి డా. నటరాజ మాట్లాడుతూ...అవయవ దానం అనేది ఎంతోమందికి పునర్జన్మ నిస్తుందన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ ధనశ్రీ మాట్లాడుతూ... రక్తదానం చేస్తే ప్రాణదానం కల్పించిన వారమైతామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ ప్రతినిధి అశ్విని శేఖర్, ఎల్ వీ ప్రసాద్ ఐ బ్యాంకు జిల్లా ప్రతినిధి శివ కుమార్, సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధులు, తెలంగాణ సాహితీ జిల్లా కవులు, పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఏసు క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని కల్వరీ యంబి చర్చి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రేమ విందు కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏసు క్రీస్తు చూపిన మార్గంలో అందరం పయనిద్దాం అని తెలిపారు. అందరూ కలిసి సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుందాం అని ఆయన తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన భోజనాలు వడ్డించి ప్రేమ విందు ప్రారంభించారు.కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎంబీసీ చర్చి చైర్మన్ ఎస్ వరప్రసాద్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అడిషనల్ ఎస్పీ రాములు, అర్.డి.ఓ నవీన్‌మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆశాలపై అధికారుల వేధింపులు ఆపాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లానాయక్,నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆశాలపై అధికారుల వేధింపులు ఆపాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లానాయక్,నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అశోక్ టాకీస్ చౌరస్తాలో బస్సు జాత బృందానికి స్వాగతం పలికారు.అనంతరం క్లాక్ టవర్ మీదుగా మున్సిపల్ టౌన్ హాల్లో బహిరంగ నిర్వహించారు.ఈ సభకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్, ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పి ఏడాది గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లానాయక్,నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లలో ఐక్యత తీసుకువచ్చేందుకు ప్రజల నుంచి మద్దతు కూడా గట్టేందుకు చేపట్టిన ఈ బస్సు యాత్రకు అందరి నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర ఈ బస్సు యాత్రముగింపు ఉంటుందన్నారు. ఆలోపు కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు 60 శాతం వేతనాలు పెంచుతున్నట్లు బడ్జెట్ సమావేశాల్లో ప్రకటన చేయకుంటే చలో పార్లమెంటు ముట్టడి నిర్వహిస్తామని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆశ వర్కర్లు గత సంవత్సరం సమ్మెలు చేస్తుంటే ఇప్పుడు అధికారంలో ఉన్నటు వంటి రాజకీయ నాయకులు సమ్మెల దగ్గరకు వచ్చి మేము అధికారంలోకి వచ్చిన తక్షణమే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మొసలి కన్నీళ్లు కార్చి పోయారన్నారు.ఆశా వర్కర్లు రూ.50 రూపాయల వేతనం ఉన్నప్పటి నుంచి పని చేస్తున్న ఇప్పటికీ పారితోషికాలే ఇస్తున్నారు. కానీ ఫిక్స్ వేతనం చేయట్లేదని గత ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వాలకు హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సర్వేలు నిర్వహించి,ఎగ్జామ్ డ్యూటీలు, రకరకాల సర్వేలు పనులు చెప్పి కాలయాపన చేస్తుందన్నారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు మోసం చేసింది కానీ వారికి సరైన గుణపాఠం మా ఆశ వర్కర్లు చెప్పారన్నారు. ఆశ వర్కర్లకు చదువుకున్నటువంటి వారికి ప్రమోషన్లు కల్పించాలన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి ఆశలకు సాధారణ సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు,బస్సు జాత బృందం బాలమణి, ఎన్‌పద్మ,ఆర్ సాధన,గంగామణి,నీలాదేవి, సునీత, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్,టౌన్ కన్వీనర్ జి రాజ్‌కుమార్,ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు యాదమ్మ, సావిత్రి, సుగుణ, భాగ్య, సునీత, వెంకటమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.





లక్ష్యం వైపు మీదృష్టి ఉండాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మీ లక్ష్యం వైపు మీ దృష్టి ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల పరిధి లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు. అంతకు ముందు హాస్టల్ పరిసర ప్రాంతాలతో పాటుగా హాస్టల్ గదులను, కిచెన్ ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు, నిధులు , నియామకాలు, కొరకు తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో ఉద్యోగాలు వదిలి ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకకున్నామని గత పది సంవత్సరాలుగా ఏమి సాధించలేదని తెలి పారు. ఒక కుటుంబం కోసం తెలంగాణ తెచ్చుకోలేదని, మీ భవిష్యత్తు కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ఆయనస్పష్టం చేశారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా కూడా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. మేము కూడా ప్రభుత్వం పాఠశాల లో, కళాశాల లో హాస్టల్ ల్లో చదువుకున్నామని ఆయన తెలిపారు. డిగ్రీ, పీజీ ల్లో కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితం లో స్థిరపడతారన్నారు. అనం తరం హాస్టల్ ఆవరణలో శ్రమదానం చేసి హాస్టల్ మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, మొక్కను నాటి నీళ్ళు పోశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, ఫయాజ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, జేసీఆర్, మోయిజ్, కిషన్ నాయక్, గోవింద్ యాదవ్, పోల శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వర్కర్ల జీతాలు ఇప్పించండి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎస్సీ కాలేజీ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్ల ఐదు నెలల జీతాలు ఇప్పించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి కేవీపీఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఆదివారం క్రిస్టియన్ పల్లి లోని ఎస్సీ కాలేజీ హాస్టల్ కి వచ్చిన సందర్భంగా ఎస్సీ కాలేజీ హాస్టల్ వర్కర్స్ 5నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, దళితుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కురుమయ్య మాణిక్యం రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు.జిల్లా లోని 6 ఎస్సీ కాలేజీ హాస్టల్ వర్కర్స్ 42 మంది వర్కర్స్ పనిచేస్తున్నారు. వారికి ఐదు నెలలుగా జీతాలు రావడం లేదని, ఫలితంగా ఇంటి కిరాయి, పిల్లల ఫీజులు, కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. తమరు జోక్యం చేసుకొని వర్కర్స్‌కి జీతాలు ఇప్పించాలని కోరారు. అక్కడే ఉన్న హాస్టల్ వర్కర్స్ ఏజెన్సీ, వెంకటయ్యను ఒక నెల జీతాలు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు.ఆరు మంది పనిచేసే దగ్గర ముగ్గురే పని చేస్తున్నారని వివరించగా, కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హమీని ఇచ్చారని తెలిపారు.అదేవిధంగా జిల్లాలో దాడులు హత్యలు అత్యాచార్య గురైన బాధితులకు రెండు సంవత్సరాల నుంచి ఆర్థిక సాయం అందడం లేదన్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చామని గుర్తుచేశారు.దళితుల సమస్యలపై చర్చించడానికి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ చర్చించాలన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా ఇంతవరకు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయకపోవడం భాదకరమన్నారు.జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మనోహర్, వేణు, హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, పుష్ప, కార్యదర్శిభారతమ్మ,ఉపాధ్యక్షురాలు భార్గవి, లక్ష్మి, రోజారాణి, అనూష, అంజి, పాల్గొన్నారు.

మహిళలు ఎదిగి, వారి కాళ్లపై వాళ్ళు నిలబడాలి : ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహిళలు ఎదిగి వారి కాళ్ళపై వాళ్ల నిలబడాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మగువ స్వశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆరోహి సూయింగ్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో మహబూబ్ నగర్ పట్టణం లోని, అంబేద్కర్ కళాభవన్ లో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఈరోజు మొదటి అడుగు వేస్తున్నారని, రానున్న రోజుల్లో ఎన్నో గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా, నా పరంగా ఏ సహాయం అవసరమైన చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహిళలు బయటికి వెళ్ళితే మన దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. తెలంగాణలోని మీరు చేసే ప్రొడక్టు నంబర్ వన్ గా కావాలన్నారు.మీరు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ సృష్టించుకోవాలని ఆయన చెప్పారు. సెట్విన్, మహేంద్ర, ఇన్ఫోసిస్ లాంటి సంస్థలతో యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నామని, 64 కోట్లతో ఐటిఐ కళాశాల ను ఎటిసి సెంటర్ గా అభివృద్ధి చేసుకొని ఆరు కోర్సులు ప్రారంభించడం జరిగిందని ఈ కోర్సులలో 170 మంది బాలికలు శిక్షణ పొందుతున్నారని, ఆయన చెప్పారు. భవిష్యత్తు లో మహబూబ్ నగర్ తిర్పూర్ గా అభివృద్ధి చెందేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంబ్రాయిడరీ వర్క్ మిషన్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గారిని ఘనంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంస్థ ప్రతినిధులు సంధ్య, సింధు, శిరీష, కిరణ్ మై మరియు మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు మహిమాన్విత ఎంపిక

- ఘనంగా సన్మానం
- జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకు రావాలి
- ఉత్సాహంగా బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

హైదరాబాద్ లో ఈనెల 30 నుంచి ప్రారంభంకానున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన మహిమాన్విత ఎంపికైనట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఇటీవలే జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ కరాటే ఎంపికల్లో మహిమాన్విత -53 కేజీల కేటగిరిలో మెరుగైన ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.విద్యార్థిని మహి మాన్వితను ఆదివారం స్థానిక డైట్ కళాశాల ఆవరణలో జీకే షోటోకాన్ చీఫ్ జి. కృష్ణయ్య అభినందించి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సీఎంకప్ పోటీల్లో పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రవిబాబు, కరాటే విద్యార్థులు దామోదర్, పర్ష పవార్, పవన్, అఖిల్, రిష్విత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కన బరచగా 12 మంది వైట్ బెల్టు. ఎల్లో 5, బ్లూ 4, మెరూన్ 5 బెల్టులు పొందినట్లు తెలిపారు. బెల్టులు పొందిన విద్యార్థులను కృష్ణయ్య తదితరులు అభినందించారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఆదివారం రామోజీ ఫిలిం సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడ బాహుబలి సినిమా సెట్టింగ్‌లు, రకరకాల పక్షులు, జలపాతాలు, పార్కులు, రకరకాల మొక్కలను చూస్తు ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్లాస్ రూమ్‌లో పాఠాలే కాకుండ క్షేత్ర పర్యటనలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. వీటి వల్ల మానసిక ఉల్లాసంతో చదువుపై శ్రద్ధ , ఆసక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మొహినొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ బస్సు జాతను జయప్రదం చేయండి



నవతెలంగాణ- వనపర్తి

ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రబస్సు జాతను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు పిలుపు నిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేల అమలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదా బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్, తదితర డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్లు రాష్ట్ర బస్సుజాత నిర్వహిస్తునట్లు తెలిపారు. అందులో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకోనున్న బస్సు జాతను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ, శివమ్మ లలిత, సునీత, శ్యామల, భాగ్య, సంతోష పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- రూ.2.20 కోట్లతో సైడ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రెండు కోట్ల 80 లక్షల సీసీ డ్రైన్, 23 లక్షల పోల్ సిట్టింగ్ పనులకు పురపాలక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరై వెనక్కి వెళ్లిన నిధులను తిరిగి మంజూరు చేయించి టెండర్లు పూర్తి చేశామన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా కరెంటు పోల్ సెట్టింగ్స్, సైడ్ డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్, బీటీ రోడ్డు నిర్మాణం పనులను త్వరితగతన పూర్తి చేస్తామన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు ప్లాట్లు కోల్పోయిన బాధితులకు వారి కోరిక మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలను కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయిస్తామన్నారు. ఇందిరామరాజ్యంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, విస్తరణ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, మార్కెట్ వైస్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, నాయకులు సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, బీరం రాజ శేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1973-74 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కొత్తకోటలోని సాయి ఫంక్షన్ హాల్‌లో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ ఒకే చోట కలుసుకోవడంతో ఒకరికొకరు తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను గుర్తు చేసుకుని, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం చదువు చెప్పిన గురువులు లతీఫ్, వీరన్న, జగన్మోహన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రహ్మయ్య, సత్యం, లక్ష్మీకాంత్ రెడ్డి, దేవదానం, గులాం అహ్మద్, పరమేశ్వర్, ప్రకాష్, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, కౌసల్య, సావిత్రి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే వాకిటి రాక

నవతెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువకు నీటి విడుదలకు వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా, తులసిరాజు, మొగిలి గంగాధర్ గౌడ్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెబ్బేరు

శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన ఈరపాగ పురుషోత్తం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈవిషయం మండల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి ఆర్థిక సహాయం చేయాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. దీంతో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వెళ్టూరి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వాకిటి చిన్న కురుమన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట సింగల్విండో డైరెక్టర్ పెద్దోళ్ల నరసింహ,నాయకులు జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగన్న , వాకిటి చిన్న కురుమన్న, తూముకుంట శేఖర్ రెడ్డి, పాత డీలర్ కృష్ణయ్య మేస్త్రి జయరాజు, చిన్నోళ్ళ కృష్ణ, హనుమంతు, మేస్త్రి అంజి, కురుమన్న, సుదర్శన్, ఆనంద్, మహేందర్ తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ల అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఏకల్ గ్రామోత్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ నుండి గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఏకల్ గ్రామోత్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకల్ ఆన్ వీల్సేరుతో బస్సులో 15 ల్యాప్ టాప్ లను ఏర్పాటు చేసి పెద్ద కొత్తపల్లి , కోడేరు మండలంలోని 20 గ్రామాల్లో దాదాపు 500 మంది విద్యార్థులకు 35 బ్యాచ్‌లు కంప్యూటర్ శిక్షణ ఇచ్చినట్లు ఎకల్ తెలంగాణ ఆంధ్ర ప్రాంత ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండురంగారెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని అక్షర స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైవీడీ కో ఆర్డినేటర్ లక్ష్మీకాంత్, ట్రైనర్ బాలరాజు, అక్షర స్కూల్ కో ఆర్డినేటర్ లీలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం కుట్రలను భగ్నం చేయాలి

- కేరళ సంఘీభావ సదస్సులో ప్రజా సంఘాల నాయకుల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

అన్ని రంగాల్లో ముందున్న కేరళ రాష్ట్రాన్ని ఆర్థిక దిగ్బంధనంలో నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను భగ్నం చేయాలని, అందుకు కార్మిక, కర్షక లోకం కదంతొక్కాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు అధ్యక్షతన కేరళ సంఘీభావ జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగించారు. కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని ఆర్థిక దిగ్బంధనకు గురి చేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం పన్నుతున్నదన్నారు. దేశ ప్రజలందరూ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. కేరళ రాష్ట్రం దేశంలోని అనేక రంగాల్లో ముందున్నదన్నారు. నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా ఉన్నదన్నారు. వైద్యంలో ప్రతి గ్రామానికి హాస్పిటల్ ఏర్పాటు చేసిందని, విద్యా వైద్యంలో మొదటి స్థానంలో దేశానికి తలమానికంగా ఉందని అన్నారు. 16 రకాల కూరగాయలు పంటలకు మద్దతు ధర అందిస్తున్నదని అన్నారు. వరి క్వింటాలుకు మద్దతు ధర రూ. 2,850 అందిస్తుందన్నారు. 13 రకాల నిత్యావసర వస్తువులు చౌకధర దుకాణాల ద్వారా తక్కువ రేటుకు అందిస్తుందన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు రైతు రుణ విమోచన చట్టాన్ని తీసుకొచ్చిన మొట్టమొదటి రాష్ట్రం కేరళ అని అన్నారు. మతసామరస్యాన్ని కాపాడటంలో దేశంలోని మొదటి స్థానంలో ఉన్నదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వస్తు సేవల పన్ను జీఎస్టీ లో 63 శాతం కేంద్రం తన వాటాగా తీసుకోవడం రాష్ట్రాలను దోపిడీ చేయడమే అని విమర్శించారు. ప్రతి ఒక్కరికి సొంతగృహం కల్పించిన రాష్ట్రం కేరళ అని అన్నారు. కార్మికులకు 30 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి కార్మికులకు కష్టజీవులకు సేవలు అందిస్తుంది అన్నారు. రాష్ట్రానికి చట్టపరంగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదు. ఆర్థిక సంస్థల నుండి అప్పు తీసుకోవడానికి అనుమతించడం లేదని అన్నారు. గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని శాసనసభ హక్కుల్ని ఉల్లంఘిస్తుందన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా అమలు చేయడం లేదన్నారు. భారత్ పెట్రోలియం వంటి భారీ పరిశ్రమలను అమ్మ చూస్తుందన్నారు వాయినాడ్‌లో కొండ చర్యలు విరిగి పడితే 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినా కేంద్రం ఎలాంటి సహాయం చేయలేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వాయినాడ్ రాష్ట్ర పర్యటనకు వచ్చినందుకు రూ. 40 లక్షలు ప్రయాణ ఖర్చులకు బిల్లు పంపిం చందని విమర్శించారు. దశాబ్ద కాలంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. వాటిలో కార్మిక హక్కులు కాలరాస్తూ, నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ సాగు చట్టాలు తెచ్చిందన్నారు. రైతులకు వ్యతిరేకమైన ఈ చట్టాలకు రైతుల తిరుగుబాటుతో వెనక్కి తీసుకొని మళ్లీ పరోక్షంగా అమలు చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా విద్యుత్ సవరణ బిల్లు, నూతన విద్యా విధానం బిల్లు , డిజి టల్ హెల్త్ పేరిట విద్యా, వైద్య రంగాల ప్రైవేటుకరణకు పాల్పడుతుందన్నారు. ఈ విధానాలపై కేరళ వామపక్ష ప్రభుత్వం ముందు నుంచే పోరాడుతున్నదన్నారు. బీజేపీ కార్పొరే ట్ విధానాలను ప్రతిఘటిస్తున్నదని వివరించారు. మతో న్మాద చర్యలకు అడ్డుకట్టు వేస్తుందని, సీఏఏ, ఎన్ఆర్సిలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానాలు చేసిందని, సుప్రీంకోర్టులో కేసు కూడా వేసిందని వివరించారు. ఇప్పుడు కేంద్రం నుంచి తమ రాష్ట్రానికి రావలసిన వాటా కోసం ప్రజల మద్దతుతో పోరాడుతుందన్నారు. అందుకోసమే కేరళ ప్రభుత్వానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కేరళ ప్రజలకు సంఘీ భావం తెలిపి నిత్యం ప్రజల కోసం పాటుపడే ప్రజా ప్రభు త్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. జెమిలీ ఎన్నికల పేరుతో ముందుకు వస్తే కేరళ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న వామపక్ష ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. అందుకే కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆర్.ఎన్.రమేష్, డి.కురుమయ్య, దేవేందర్, మదన్, వెంకటయ్య, బుచ్చమ్మ, ఉమా, రమేష్, జి.బాలస్వామి, నంది మల్ల రాములు, బీసన్న, గంధం గట్టయ్య, విజయలక్ష్మి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతులను ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ సురభి
- ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవం



స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో కళా శాలకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి విద్యార్థులకు సూ చించారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆది వారం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులైన తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ కమిష న్ చైర్మన్ జస్టిస్ దేవరాజుల నాగార్జున, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరకాగా కళాశాల పూర్వ విద్యార్థులు ఆర్‌జెడి రాజేంద్ర సింగ్, గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సదర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కళాశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమాజ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులు, కళాశాల స్థాపనకు కీలకమైన వ్యక్తి టైపు కృష్ణయ్య కూతురు సరళ, మాజీ ఎమ్మెల్యే జయరాములు, కుమారుడు శ్రీనివాసులు, మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె జయంతిని సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. సరదాగా ముచ్చటించుకుని, ఒకరితో ఒకరు సెల్ఫీలు దిగారు. తాము కాలేజీలో చదువుకున్న రోజులని గుర్తు చేసుకొని ఆనందంలో మునిగితేలారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచిందని అన్నారు. 1974లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిందని, ఇక్కడ చదువుకున్న వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు, వనపర్తికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తన వంతుగా లక్ష రూపాయల విరాళం ఇస్తున్నానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ రఘునందన్, సభాధ్యక్షులు శ్రీనివా సులు, మాజీ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివా సులు, మీడియా కమిటీ సమన్వయకర్త మల్యాల బాలస్వామి, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, పూర్వ విద్యార్థులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పొలాల్లో విద్యుత్ మోటర్ల చోరీ



బావుల వద్ద పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లోని విద్యుత్ మోటార్లు చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత రైతుల వివరాల మేరకు గ్రామానికి చెందిన ముంత శేఖర్ గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలోని బావి వద్ద 5హెచ్‌పీ విద్యుత్ మోటారు, కేబుల్ అదేవిధంగా గ్రామానికి చెందిన చిన్న రజాక్ మియాకు చెందిన వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ కేబుల్ వైర్లు చోరీకి గురైంది. కాగా శనివారం పొలం వద్దకు వెళ్లిన రైతులు విద్యుత్ మోటార్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. అక్కడి ఆనవాళ్లను బట్టి దుండగులు బైక్ మీద వచ్చి మోటార్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి ఆదివారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన గొల్ల ఎర్రన్న వ్యవసాయ బావి దగ్గర 20 రోజుల క్రితం విద్యుత్ మోటార్ చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాణి తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

గోవర్ధనగిరి గ్రామానికి చెందిన రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు చోరీకి గురైనట్లు తెలుసుకున్న రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎండీ. మహబూబ్ పాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటస్వామి, కేవీపీఎస్ జిల్లా నాయకులు రవి ప్రసాద్, డీవైఎఫ్ఐ గ్రామ నాయకులు ఎండీ. షాజహాన్ తదితరులు ఆదివారం బాధిత రైతుల పొలాల వద్దకు వెళ్లి సంఘటనా స్థలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు యాసంగి పంటలకు సిద్ధమైతున్నారని మోటార్లు చోరీకి గురుకావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పంటలకు నీరు అందించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మోటార్ల చోరీకి పాల్పడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయ కులు అన్నారు. ఆదివారం ఆయన ఊరుకొండ మండ లం రాచా లపల్లి గ్రామానికి చెందిన మృతురాలు రాములమ్మ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

దారి దోపిడీ దొంగల అరెస్ట్

- రెండు రోజుల్లో కేసును చేదించిన పోలీసులు
- అభినందించిన ఐజీ సత్యనారాయణ, ఎస్పీ రావుల గిరిధర్





నవతెలంగాణ -వనపర్తి / పెబ్బేరు

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దారి దోపిడీ దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. నేషనల్ హైవే-44 పై జరిగిన ఈ దోపిడీని సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2రోజుల్లో చేదించారు. ఆదివారం ఎస్పీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్టీజోన్-2 ఐజి సత్యనారాయణ ఎస్పీ రావుల గిరిధర్ కేసు వివరాలు వెల్లడించారు. బాధితులు 8 మంది కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 13వ తేదీన తిరుపతి, అరుణాచలం వెళ్లారు. తీర్థయాత్రలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఈనెల18న వేకువ జామున రెండు గంటల సమయంలో పెబ్బేర్ గ్రామ శివారు లోని ఎన్‌హెచ్ -44 వాహనాలు నిలిపే స్థలంలో తమ వాహ నాన్ని నిలిపి నిద్రపోయరన్నారు. తెల్లవారు జామున 2:50 గంటల సమయంలో గుర్తుతెలియని కొందరు వారి కారుపై రాళ్ళతో దాడిచేసి, అద్దాలను పగులగొట్టి మహిళల మెడలలోని బంగారు పుస్తెలతాళ్లను, నల్లపూసల గొలుసులను లాక్కొని పారిపోయారన్నారు. సమాచారం అందిన వెంటనే ఎస్పీ రావుల గిరిధర్ ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి నింధితులను పట్టుకోడానికి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రంగలోకి దింపారు. టెక్ని కల్ (ఐటిసెల్) టీం, క్లూస్ టీం లతో టెక్నాలజి ఆధారంగా ఈనెల 21న నిందితులలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నింది తులు తాము చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. ముందే వేసుకున్న పథకం ప్రకారం మహరాష్ట్రకు చెందిన బద్రి గజానన్ పింపలే, సయ్యద్ ఫిరోజ్ మెహతాబ్ చెరుకు ట్రాక్టర్లతో వచ్చి హైవే పెబ్బెర్ శివారులో గల జాతీయ రహ దారి పార్కింగ్ స్థలంలో పెట్టుకున్నారన్నారు. మిగిలిన నలు గురు రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి పక్కనే గల పొలాలలో వేచి ఉన్నారన్నారు. ముందు రెండు కార్లు రాగ అందులో మగ వాళ్ళు ఉండి వాళ్ళు నిద్రించకపోవడంతో అవకాశం దొరకలేద న్నారు. తర్వాత ఒక కార్లో ఆడవాళ్ల ఉండి అందరూ పడు కోవడంతో మొదటగా కార్ల పైన ఉన్న లగేజ్ బ్యాగ్ లను కిం దకు తీసి పక్కన పొలాలలో చెక్ చేయగా, అందులో ఏమి దొరకక పోవడంతో అందరు కలిసి కారుకు అన్ని వైపుల నుండి రాళ్ళతో, కట్టెలతో దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టార న్నారు. కారులోని వారిని కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మహిళల మెడల్లో ఉన్న బంగారు గొలుసులు, కారు డ్రైవర్ మెడలో ఉన్న బంగారు గొలుసును, కారు తాళాన్ని లాక్కొని పారిపోయారన్నారు. నింధితుల నుంచి 20 గ్రాముల బంగారు పుస్తలతాడు 2, 15 గ్రాముల బంగారు చైన్ ,10 గ్రాముల బంగారు నల్ల పూసల దండ, 3 సెల్ ఫోన్లు , రెండు మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. వారిని కూడా త్వరలో పట్టుకుం టా మని తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన పెబ్బే రు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు, నరసింహ, భాస్కర్, నవీన్, గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ అందజేసి అబినంధించారు. ఈ సమా వేశంలో డీఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

ఐక్యత సేవలు కొనసాగుతాయి

- టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని బైరాపూర్ గ్రామ పర్యటనలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ -చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని సైదులు దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం రూ.2.50 లక్షలతో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మాణం పూర్తిచేసుకున్న రేకుల షెడ్‌ను ప్రారంభించారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసమై మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో దర్గా ధర్మకర్తలు జంగమ్మ మీనయ్య, సైదులు, సర్వేశ్, సైదులు, నగేష్, గ్రామస్తులు రామచంద్రయ్య, చెన్నయ్య, వెంకటేష్, జంగయ్య, జగన్, సత్యనారి, పాండు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జీటీ.శ్యాం ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఎన్నుకున్నారు. దీనికి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు కోట్ర బాలు ఆధ్వర్యంలో బిజినపల్లి మండల కమిటీ ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా మంగి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బోనాసి శుభాకర్, జనరల్ సెక్రెటరీ బోనాసి రాజు, సహాయ కార్యదర్శి వడ్ల సుధాకర్ ఆచారి, సహాయ కార్యదర్శి బోట్క ప్రభాకర్‌లతో కమిటీ ఎన్నుకున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో ఆదివారం 30వ పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ విద్యాలయ ప్రగతిని వివరించారు. సంఘం నూతన అధ్యక్షులు రాజేష్ కుమార్ ప్రసంగిస్తూ నవోదయ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. గత రెండు సంవత్సరాల 12, 10వ తరగతుల టాపర్లకు మొదటి బ్యాచ్ విద్యార్థులు డా.జ్యోతి, రాధిక, ప్రవీణ్‌ల సౌజన్యంతో ప్రశంసా పత్రాలను, పథకాలను ప్రధానం చేశారు. ప్రస్తుత విద్యార్థులు-పూర్వ విద్యార్థుల సంయుక్త సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించాయి. పూర్వ విద్యార్థులు రమేష్ గౌడ్, విజయ్ తదితరులు వారి ఉద్వేగ పూరిత ప్రసంగాలు విద్యార్థులను చైతన్యపరిచాయి. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, జెట్టి శ్రీనివాసులును పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి వచ్చిన 30 బ్యాచుల విద్యార్థులు కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కారుపాములోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నట్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా జియఉద్దీన్ తెలిపారు. జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, ఆంజనేయులు, నాగపురి చంద్రశేఖర్, అనిల్ కుమార్, పరశురాం, జరీనా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ డీఈఓకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మాజీ డీఈవో విజయ్ కుమారును శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవిత బీమా అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం

- డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

జీవిత బీమా అనేది అవసరమని అనుకోని సంఘటనలు జరిగితే ఆ కుటుంబాన్ని కుటుంబం బాగుపడుతుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వనపర్తి బ్రాంచ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని కారు పాముల గ్రామానికి చెందిన బంటుపల్లి భగవంతు అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వనపర్తి బ్రాంచ్‌లో రూ.21,803లతో పాలసీని తీసుకున్నాడు. పాలసీదారుడు కేవలం రెండు కంతులు కట్టిన తర్వాత అకస్మాత్తుగా అనారోగ్యంతో చనిపోయాడని ఈ విషయాన్ని ఏజెంట్ సాతాని శ్రీనివాసులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వనపర్తి తెలపగా వారు వెంటనే స్పందించి నామిని బంటుపల్లి అలివేలమ్మకు రూ.3లక్షల 60వేలు జీవిత బీమాను ఆదివారం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అందజేశారు.

కార్యక్రమంలో సబ్ ఏజెంట్ సాతాని శ్రీనివాసులు, మాజీ సర్పంచులు దొండ శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, రాజు రెడ్డి, మెరుగు రాజు, గ్రామ యువకులు, పెద్దలు, మహబూబ్‌నగర్ జోన్ రీజనల్ మేనేజర్ శ్రీహరి, వనపర్తి బ్రాంచ్ మేనేజర్ రాజేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రికి పాలేరు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మరణించడంతో ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదివారం ఆయనను కలిసి పరామర్శించి ఓదార్చారు. తిమ్మాజీపేట మండలం స్వగ్రామమైన నేరలపల్లి చేరుకొని మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో ఓదార్చారు. ఆయన వెంట వారి సోదరుడు ఉపేందర్ రెడ్డి ఉన్నారు.

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

- ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు.ఆదివారం జటప్రోలు గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి సంపన్న వర్గాలకు అనుకూలంగా నాలుగు కోడలుగా చేసి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు కట్టబెట్టిందని దుయ్యబట్టారు. హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు ఉత్తన్న, మహిముద్ భాష, నిరంజన్, రామకృష్ణ, లక్ష్మయ్య, బాబు, వెంకటస్వామి, షాలు, ఈశ్వరయ్య, గోవిందు, మహేష్ శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గూడు కోసం రాంజీ గోడు

- వలస బతుకు అవస్థ
- వలస జీవితంలో బతుకులు అగమ్య గోచారం
- 30 ఏళ్లుగా గుడిసెలో జీవనం
- ఊరూరా తిరుగుతూ వ్యవసాయ పనిముట్లపై ఆధారం
- పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ-బిజినేపల్లి

ఊరు కాని ఊరు వచ్చి కుటుంభ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఇలా కుటుంబాలు తమ ఉరును రాష్ట్రాన్ని వదిలి తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. రాజస్థాన్ రాష్ట్రం చెందిన రాంజీ పద్మ కుటుంబం. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి వలస వచ్చారు. గత 30 ఏళ్లుగా ఉంటూ ఇక్కడే జీవనం సాగిస్తున్నారు. ఇందులో కుటుంబం పెద్ద అయినా రాంజీ కుటుంభం. వారికి భార్య ఒక కొడుకు ఆరు మంది కుమార్తెలు ఉన్నారు. నేను నాకు కుటుంబ కలిసి వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లను తయారుచేసుకొని ఊరు ఊర వెళ్లి వాటిని అమ్ముకోవడం మావృత్తి. వీరు రోజు పనిచేస్తేనే కుటుంబ జీవనం గడుస్తుంది. అ పరిస్థితి కనబడటంలేదు. అదేవిధంగా వచ్చిన డబ్బులతోనే నాకుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపారు. ప్రతిరోజు తయారుచేసిన గొడవలు, గొడ్డలి, కొడవ, ఈలపీట లాంటి వస్తువులను తయారు చేసుకొని మా జీవనం గడుస్తున్నాయి. మాకు ప్రతిరోజు వచ్చే ఆదాయం కనీసం రూ.600 వస్తున్నాయి. వాటిలోనే మా కుటుంబం ఆధారపడుతోంది. మా సొంత ఖర్చులకు ఉపయోగిస్తూ మా ఆరోగ్య అవసరాలకు ఉపయోగపడుతున్నాయని వారు తెలిపారు. రెక్కాడితేనే తప్ప డొక్కానించడం లేదని ఆయన చందంగా మా జీవితం ఉంటుందన్నారు. మేము ఇక్కడికి వచ్చి దాదాపు 30 సంవత్సరాలు గడుస్తున్న మాకు గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మేము బస్టాండ్ పక్కనే ఉన్నటు వంటి రోడ్డు పక్కన చిన్న గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నాం. మేము దాదాపుగా పదిమంది కుటుంబ సభ్యులు ఒకే గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నాం. కావున చుట్టు పక్కల చెత్తాచెదారం ఉండడంతో మాకు విష సర్పాల బారి నుంచి ప్రమాదకరంగా ఉంది. కానీ నేటి ప్రభుత్వం గత ప్రభుత్వాలు వలస జీవితాల గురించి ఏనాడు పట్టించుకోన దాఖలాలు లేవు కావున ఈ ప్రభుత్వమైనా మా వలస జీవితాల బ్రతుకుల గురించి ఆలోచించి మాకు ఉండటానికి గూడును ఏర్పాటు చేయాలని కోరారు.మాకు ఇక్కడే ఓటు హక్కుతో ఎన్నో సందర్భాలాల్లో వినియోగించుకున్నాం. ప్రభుత్వాలు మా గురించి ఆలోచించి మాకు ఉండటానికి గూడును ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నో మార్లు మండల అధికారులకు వినతిపత్రం అందజేశాం. కానీ నేటికీ ఎలాంటి స్పందన లేదు.కావున ఈ వలస జీవుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



ప్రభుత్వాలు మారిన చెంచు గిరిజనుల జీవితాల్లో మార్పు లేదు

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రభుత్వాలు మారినా చెంచు గిరిజనుల జీవితాల్లో మార్పు రాలేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఆదివాసీల జీవితాలు మారాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్ అన్నారు. ఆదివారం కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో గల చెంచుగూడాలను తెలంగాణ గిరిజన సంఘ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అమరగిరిని ఆనుకొని ఉన్న కృష్ణానది, గ్రామం చుట్టూ కొండలు, కోనలు, దట్టమైన నల్లమల అటవీ ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఉదయం 10గంటల ప్రాంతమైన కూడా పొగ మంచు కురుస్తుందన్నారు. చెంచు గిరిజనులకు పక్కా ఇండ్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఆరు బయట నిద్రిస్తున్నారని, విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో క్రూర మృగాలు గాని, విష సర్పాలు గాని వారికి హాని కలిగించే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా చెంచులకు కనీస గుర్తింపు కార్డులు లేవన్నారు. సరైన ఉపాధి లేక రేషన్ కార్డులు కూడా లేకపోవడంతో కొన్నిసార్లు పస్తులుండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరిద్దరూ మేకలను మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్తే అటవీ శాఖ అధికారులు రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పోడు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇచ్చారు. గాని అటవీ శాఖ అధికారులు వ్యవసాయం చెయ్యనివ్వడం లేదని, అయితే ఈ ప్రభుత్వాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలకు వచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత సమస్యలను పరిష్కరించకుండా ముఖం చాటేస్తారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఐటీడీఏ అధికారులు చెంచు గిరిజన ప్రాంతాలను సందర్శించి చెంచుగూడాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జారీ చేయాలన్నారు. ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వారికి సరైన ఉపాధి కల్పించాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా అటవీ శాఖ అధికారులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారికి అటవీ భూముల హక్కు పత్రాలు ఇచ్చిన భూముల్లో వారినే వ్యవసాయం చేసుకునేలా చూడాలన్నారు. చలికాలంలో దట్టమైన మంచు కురుస్తుండడతో తక్షణ సహాయం కింద చెంచు గిరిజనులకు ప్రభుత్వమే దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల చెంచు గిరిజనులను సమీకరించి ఎక్కడికక్కడ ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో చెంచు కురుమయ్య, వీరస్వామి, లింగస్వామి, మహిళలు ఉన్నారు.

బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువు : ఎమ్మెల్యే

- అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి
- నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



నవతెలంగాణ-అచ్చంపేట

దేశంలో బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిర్వీర్యం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గౌరవప్రదమైన హోదాలో ఉండి కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే ప్రజాస్వామ్య పాలన వ్యవస్థ మొనగాడ కొనసాగుతుందని గుర్తు చేశారు. బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, దానికి ఉదాహరణ మణిపూర్‌లో మహిళను వివస్త్రలను చేసి చిత్రహింసలు పెట్టారని, భారతదేశ తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత రూపకల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అనుచిత వ్యాఖ్యాలు చేసిన అమిత్ షాను మంత్రివర్గ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిరసన ర్యాలీలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ అడ్వకేట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, అంతటి మల్లేష్ ఉన్నారు.



కేంద్రమంత్రి పదవి నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి..

వంగూరు : కేంద్రమంత్రి అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండిత్ రావ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు 30 కోట్ల ప్రజలు ఉన్న, నేడు 140 కోట్ల ప్రజలు ఉన్న దేశానికీ మార్గదర్శకంగా రాజ్యాంగంను రచించిన డాక్టర్ అంబేద్కర్‌ను నిండు పార్లమెంట్ సభలో అవమానించి మాట్లాడిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని, ఇప్పటివరకు ఏ బీఆర్ఎస్ నాయకులు ఈ అంశంపైన ఎందుకు ఖండించలేదని తప్పు బట్టారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో రేపు అచ్చంపేట పట్టణంలో మధ్యాహ్నం 2గంటలకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, మండల నాయకులు జనార్దన్, యాదగిరి రావ్, జంగయ్య, గపుర్, వెంకట్ రెడ్డి, బాలస్వామి, నరేందర్ గౌడ్, సురేష్, దశరథం, అన్వర్, రాములు, శివ, సత్యం, సైదులు, రామస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు కొండంత అండ

- జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వరరావు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గాయపడిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు కొండంత అండగా నిరుస్తుందని జూపల్లి యువసేన తాలూకా నాయకులు, సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వరరావు అన్నారు.

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన శవకుల ఈశ్వరయ్య, శవకుల నారాయణమ్మ అనారోగ్యంతో బాధపడుతు న్నారని మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కులను మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఆదివారం శవకుల ఈశ్వరయ్యకు రూ. 24వేలు, శవకుల నారాయణమ్మకు రూ.60వేల చెక్కులను అందజేశారు. కుటుంబ సభ్యులు మెరు గైన వైద్యం కోసం చెక్కులను అందజేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు, యువ నాయకులు శివ రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గోపాల రావు, మాజీ సర్పంచ్ కుందేళ్ళ పద్మ పరశురాముడు, కోల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నారాయణ రావు, వడ్డే వెంకట య్య, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయ కులు అరెపల్లి అర్జున్ యాదవ్, నగేష్, సాయిగౌడ్, రమణ, పెబ్బేటి లాయర్ వెంకట స్వామి, గువ్వల వెంకటస్వామి, ఎస్.ఆంజనేయులు, కుస్మాకర్ రావు, వార్డ్ మెంబర్ గువ్వల రాముడు, శ్రీను, డీ.రాము, సీ.కృష్ణ, సతీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కోడేరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను చిట్టి కొండ సురేష్‌కు రూ.68వేలు, బద్దుల చిట్టమ్మకు రూ.28వేలు మంజూరవడంతో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోడేండ్ల సురేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, తిరుపతయ్య, రాముడు, రాజు తదితరులు ఉన్నారు.

'ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ ప్రకటించాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్

ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు, ఇ కుబేర్ పెండింగ్ బిలులు విడుదల చేయాలని ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి బి.నారాయణ, జిల్లా కార్యదర్శి పి.మహేష్ బాబు, జన విజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి కె.శంకర్, కొల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శి యండి.రబ్బానిపాష, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు కుమారస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) కొల్లాపూర్ మండల మహాసభ మండల అధ్యక్షులు జి.శివుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన నాలుగు డీఏలను ఇవ్వాలని, ఇ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలన్నారు. కేజీబీవీ, సర్వ శిక్ష ఉపాధ్యాయ, ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు 10.10.2024 నుంచి వేతనం చెల్లించాలని వారు కోరారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొల్లాపూర్ మండలం ప్రధాన సలహాదారు నిగా యండి.కుర్బాన్ అలీ, గౌరవ అధ్యక్షులుగా జి.శివుడు, అధ్యక్షులుగా వేణు మాధవ్ గౌడు, ప్రధాన కార్యదర్శిగా సి.కురుమయ్య, కోశాధికారి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా క్రాంతికుమార్, ఉపాధ్యక్షులుగా యం.భారతి, యం.చంద్రశేఖర్, అకాడమిక్ కన్వీనర్‌గా కిషన్ నాయక్, మహిళ సబ్ కమిటి కన్వీనర్‌గా మానస, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్‌గా రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యం.రాములు, క్రీడా కమిటి కన్వీనర్‌గా బంగారయ్య, సంస్కృతిక కమిటి కన్వీనర్‌గా మమత, 10మంది కార్యదర్శులుగా, కాంప్లెక్స్ కన్వీనర్లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.

పీవీ రావుకు ఘన నివాళులు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మాల మహానాడు వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాల జాతి ముద్దు బిడ్డ పీవీ రావు 19వ వర్ధంతిని సందర్భంగా పీవీ రావుకు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోవు రాజు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మాల లు ఘన నివాళులు అర్పించారు. పీవీ రావు మాల జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వేటూరి వెంకటయ్య, ఏటూరి బాల చంద్రయ్య, తైలం శ్రీనివాసులు మూలే కుమార్, బీజ్జ రవికుమార్, కోట్ల కొండల్ బోడ చెన్న కేశవ్, బిజ్జా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

25న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ లయన్ మట్ట మదన్ గౌడ్, క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ పీఆర్ఓ లయన్ ఎం.ఎ.పాషా, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మట్ట శారదమ్మ, ఆచారి మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షులు పరమేష్ గౌడ్ తెలిపారు. యువకులు స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా కుప్పగండ్ల గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసినట్లు ఆచారి మిత్ర మండలి అధ్యక్షుడు పరమేశ్వర్ గౌడ్ తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

వసతిగృహాలపై ప్రభుత్వం చిన్నచూపు

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ వసతి గృహాలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య వడ్డేపల్లి మండలంలోని రామాపురం ఎస్సీ బాలుర హాస్టల్‌ను విజిట్ చేసి పలు సమస్యలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో బాత్రూంలు సరిగా లేవని, డోర్లు పగిలి పోయాయని అన్నారు. వంటరూమ్ డ్రైనేజీ, తాగు నీరు పక్కన ఉండడంతో దోమల అధికమై విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు.కూరగాయలు కుళ్లిపోయినాయి.. వంటరూం అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పరిసరాలు మొత్తం చెత్తాచెదారంతో ఉందని, అపరిశుభ్రంగా బయట ప్రహరీ ఉన్నప్పటికీ గేటు లేదన్నారు. ఆర్వో ప్లాంటు రిపేర్‌లో ఉండడంతో తాగడానికి ఫిల్టర్ వాటర్ లేదని అన్నారు. విద్యార్థులకు పడుకో వడానికి బెడ్స్‌లేవని, అన్నం సరిగా ఉడకడం లేదనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మత్తాలి, మాధవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలిక మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

- హర్షం వ్యక్తం చేసిన బాలిక కుటుంబ సభ్యులు



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదే శాలతో.. బాలిక మిస్సింగ్ కేసు ను గట్టు పోలీసులు 24 గంటల్లో ఛేధించారు. దీంతో ఎస్పీ తీసుకున్న చొరువ పట్ల బాలిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వార్షిక తనిఖీలలో బాగంగా శుక్రవారం గట్టు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ టీ శ్రీనివాస రావు సంద ర్శించి తనిఖీ చేశారు. అనంతరం గట్టు పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరు తుండగా అదే సమయంలో గట్టు మండలం లోని ఒక గ్రామానికీ చెందిన భార్య భర్తలు పోలీస్ స్టేషన్ ముందుకు వస్తుండగా వారిని చూసిన ఎస్పీ కారును నిలిపి ఎందుకు వచ్చారు అని వివరాలు అడుగగా.. తమ కూతురు కొన్ని రోజు ల క్రితం మిస్సింగ్ ఐనదని , ఈ విషయంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చా మని, తమ కూతురు మిస్సింగ్‌ను ఛేధించాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న గద్వాల్ సీఐ శ్రీనువాసును, ఎస్సై మల్లేష్‌ను కేసుకు ఛేదించేందుకు అప్పటి వరకు చేపట్టినా ఇన్వెస్టిగేషన్ వివరాలు తెలుసుకొని త్వరగా ఛేదించాలని సూచి ంచారు. దీంతో తగు సూచనలు చేసి త్వరగా ఛేదిస్తామని బాలిక తల్లి తండ్రు లకు ఎస్పీ భరోసా ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు.. సీఐ, ఎస్సై ప్రత్యే క దృష్టి సారించి సాంకేతిక తదితర ఆధారాలతో 24 గంటలలో అదృశ్యమై బాలి క కేసును ఛేదించి, బాలికను భరోసా కేంద్రానికి శనివారం రాత్రి తరలి ంచారు. తమ కూతురు మిస్సింగ్ కేసు విషయాన్నీ ఎస్పీ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే 24 గంటలలో పోలీసులు ఛేదించడంతో కేసులో ఎస్పీ చూపిన చొరవ పట్ల బాలిక తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-అలంపూర్

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను తెలంగాణ రాష్ట్ర టలీకాం అడ్వజరీ కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ లబ్ధిదారులకు అందజేశారు. ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులను అలంపూర్ పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లుకు రూ.97,500ల చెక్కు, అలంపూరు మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన కుర్వ రాకేష్‌కు రూ. 60వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకునేందుకుగాను సీఎం సహాయ నిధి ద్వారా సహాయ అందిం చేందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథ కాలను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నా యకులు వల్లూరు నారాయణరెడ్డి, బోయఆంజనేయులు, కుర్వ మధు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ- అలంపూర్

చైతన్య యోజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అలంపూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న, విజయ భాస్కర్, తుమ్మల రవి, వి మద్దిలేటి, ధర్మరాజు, రజిని బాబు, బుచ్చన్న, హరీష్, సిపిఐ నాయకులు పెద్దబాబు, టైగర్ మద్దిలేటి, చైతన్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని పరామర్శించిన..
విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంకాపురం గ్రామానికి చెందిన కురువ నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు తెలుసుకొని ఆదివారం ఆసుపత్రికి వెళ్లి నాగమ్మను పరామర్శించారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నౌరోజి క్యాంపు, మాజీ సర్పంచ్ భద్రయ్య, ఈశ్వరన్న మల్లేష్ తదితరులు ఉన్నారు.



ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ గ్రామనికి చెందిన బోజ్జన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్ఓసీ లెటర్‌ను ఆది వారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీని యర్ జిల్లా నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి , మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు దౌలన్న, రామాం జనేయులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.18వేలు చెల్లించేవరకు పోరాటం

- ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ.జయలక్ష్మి

నవతెలంగాణ - నారాయణపేట

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేసేవరకు పోరాటం ఆగదని తెలంగాణ ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ. జయ లక్ష్మి అన్నారు. ఆదివారం ఆశావర్కర్ల రాష్ట్ర బస్సుజాత నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. ముందుగా జిల్లా కేంద్రంలోని బారంబావి దగ్గర బతుకమ్మ , ఆట పాటలు నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డు గుండా సెంటర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్య నారాయణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లతో వెట్టి చాకిరీ చేయిస్తూ చాలీచాలని జీతాలతో ప్రభుత్వాలు పని చేసుకుంటున్నాయని అన్నారు. పనికి తగ్గ పారితోషికం అంటూ ఆశా కార్యకర్తలను వేధించడం , శ్రమ దోపిడీకి గురి చేయడం మాను కోవాలనీ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై పెట్టే బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నదని విమ ర్శిం చారు. వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మునిగి తేలా డుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా కార్యకర్తల కనీస వేత నం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరి స్తున్నదని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఆశా, అంగన్ వాడీ , మధ్యాహ్న భోజన కార్మికులు, వీవోఏ తదితర స్కీంల వల్ల ప్రజలకు ఎం తో మేలు జరుగుతున్నదని, ఒక పక్క ప్రభు త్వాలు రిపోర్టు వెల్లడిస్తున్న మరోపక్క స్కీంలలో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్దాక్షిణంగా వ్యవహరిస్తున్నాయని విమర్శి ంచారు. తెలంగాణ రాష్ట్రంలో 17 షెడ్యూల్డ్ పరిశ్రమలు పనిచేస్తున్న 1,20,000 మంది అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేసే విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న పల్లెత్తి మాట మాట్లా డట్లేదని, కార్మికుల సంక్షేమం పట్ల చిత్త శుద్ధితో పాలకులు పనిచేయట్లేదని విమర్శించారు. ఉపాధి, విద్య, వైద్యం ప్రజలకందే మౌలిక వసతుల పై ప్రభుత్వాలు పెట్టే ఖర్చు లు ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ పోతు న్నాయని బడాబాబులకు లక్షలకోట్లు రాయితీలు ఇస్తున్నా రని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంక ట్రామ రెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశ యూనియన్ పేట జిల్లా కార్యదర్శి గౌరమ్మ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ,జిల్లా అధ్యక్షులు బాలప్ప రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్యగౌడ్ , సీఐటీయూ జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజు, జోషి తదితరులు మాట్లాడారు. అంతకుముందు నారా యణపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశిస్తున్న బస్సుజాతకు నారా యణపేట జిల్లా ఆశాకార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బోనమెత్తి తమ సమస్యలను, తమ గోడును ప్రభుత్వం వినాలని బతుకమ్మ ఆడారు. ప్రజానాట్యమండలి కళా కారులు హనుమంతు బృందం ఆధ్వర్యంలో కళా రూపాలను ప్రదర్శి ంచారు. ఈ కార్యక్రమంలో నారా యణపేట పట్టణ ఆశా యూనియన్ నాయకులు ఉమాదేవి, నిర్మల, భాగ్యమ్మ శ్రీదేవి కోటకొండ పీహెచ్‌సీ ఆశా యూనియన్ నాయకులు రాధిక విజయలక్ష్మి, నాగమణి, దామరగిద్ద మండల పీహెచ్‌సీ నాయకులు ఆనంద, వీర మణి, మద్దూరు పీహెచ్‌సీ అమృతమ్మ గుడిమల్ పీహెచ్సీ నాయకులు స్వాతి, రాధిక ,ధన్వాడ పీ హెచ్ పీ నాయకులు జ్యోతి, విజయలక్ష్మి మరికల్ పీ హెచ్ సీ నాయకులు శశికళ, అనురాధ, ఊట్కూరు పీహెచ్‌సీ నాయకులు బాలమణి శివమ్మ ,పులిమామిడి నాయకులు పద్మమ్మ, శేషమ్మ , మాగనూర్ మండల నాయకులు శాంతమ్మ, పారిజాత ,కృష్ణ మండల నాయకులు అమృత పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.









రోడ్డు ప్రమాదంలో.. గొర్రెలు మృతి

- స్పందించిన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి
- చనిపోయిన ప్రతి గొర్రెకు రూ. 15 వేల పరిహారం చెల్లించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ - మరికల్

హైదరాబాదుకు చెందిన ఓ ప్రైవేటు బస్సు ప్రమాదవశాత్తు గొర్రెలను ఢీకొట్టడంతో 200ల గొర్రెలు మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా దాచే పల్లి మండలంలో ఆది వారం ఉదయం 5 :30 గంటలకు చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పలనాడు జిల్లా , దాచే పల్లి మండలం నుంచి గొర్రెల కాపర్లు నవ తెలంగాణతో ఫోన్‌లో మాట్లాడారు. నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి ఫోన్లో ఈ విషయాన్ని వివరించగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి పల్నాడు జిల్లా సీఐ, ఎస్సైలతో మాట్లాడి వివరాలను తెలుసుకొని వెంటనే వారిపై విచారణ చేపట్టి బస్సు యజ మానిపై కేసు నమోదు చేసి నష్టపరిహారం అందేటట్లు చర్యలు తీసుకుం టామని తెలిపారు. ధన్వాడ, కొల్లంపల్లి, గ్రామాలకి చెందిన వారి గొర్రెలు అని కాపరి నిడు గుర్తి రఘు తెలిపారు. ఆవుల మల్లేష్ తండ్రి ఆవుల బాలరాజు, కర్రెప్ప తండ్రి నెంబర్ పోషప్ప, గొర్రెల కాపరులను గాయాలైన వారిద్దరిని నరస రావుపేట హాస్పిటల్‌కు తరలిం చినట్లు దాచేపల్లి ఎస్సై తెలిపారు. 200 గొర్రెలు మృతి చెందాయని, పంచనామ నిర్వహించి గొర్రె లను పూడ్చినట్లు తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, నారాయణపేట జిల్లా వ్యవసాయ కార్మిక సం ఘం కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. మృతి చెంది న ప్రతి గొర్రెకు రూ.15 వేలు ప్రభుత్వం నష్ట పరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, దాచేపల్లి ఎస్పీ, సీఐ, ఎస్సై, భాస్కర్ దగ్గర ఫోన్లో మా ట్లాడి పంచనామ కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లా అధి కార పార్టీ ఎమ్మెల్సీ నాయకులు, జిల్లా సీపీఐ (ఎం) జిల్లా నాయకులు విజయకుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆర్. వెంకట్రా ములు, తెలంగాణ నారాయణపేట జిల్లా కార్య దర్శి గోపాల్, గొర్రెల కాపరి సంఘం జిల్లా కన్వీనర్ కనకప్పలు మాట్లాడుతూ మృతి చెందిన ప్రతి గొర్రెకు రూ.15 వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినీ ఎంపిక

నవ తెలంగాణ - మరికల్



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మరికల్ మండల బాలికల ఉన్నత వి ద్యార్థి, నందిని ఎంపికైనట్లు ఎంఈఓ మనో రంజని, పాఠశాల ఉపాధ్యాయురాలు గీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 21 తేదీ నుండి 26 తేదీ వరకు మేడ్చల్ జిల్లా హకీంపేట్లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొ నేం దుకు ఆదివారం మరికల్ నుంచి నందిని తరలివెళ్లినట్లు తెలిపారు. మండలం నుంచి నందిని ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తోటి వి ద్యార్థి, విద్యార్థి నులు ,నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, హర్షం వ్యక్తం చేశారు.

వాహనాలకు సరైన పత్రాలు ఉండాలి : ఎస్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ రేవతి ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేనిచో వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్సీ, డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని , వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని, లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడప రాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలు, విద్యార్థులను ఎక్కించుకోరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ రాయాలి, చదవాలి

- మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. రాజ్‌కుమార్

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ రాయడంతో పాటు చదువగలగాలని మేము సైతం ఫౌండేషన్ అధ్య క్షులు ఆర్. రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ అన్నారు. ఆదివారం మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌లో ఎం పీ పీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనకబడిన తరగ తులలో ఉన్న అణగారిన విద్యార్థులు సమాజంలో జీవించాలంటే ఎటు వెళ్లిన ఇంగ్లీష్ సమస్యతో బాధ పడుతు న్నారన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ రాయ గల గాలని, చదవగలగాలని మాట్లాడగలగాలన్న ఉద్దేశంతో వారిలో ఇంగ్లీష్ జ్ఞానం పొందేలా ఉచితంగా ఇంగ్లీష్ బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు సైతం ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భావిత రాల కు బాటలు వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టామన్నారు. ముందుగా డాక్టర్ బీ.ఆర్ అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు డీ.నరసింగప్ప, గుర్నాథ్, కే అశోక్ పాఠశాల చైర్మన్ గుండంవెంకటేష్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ అంబే ద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు సాయన్న, తిమ్మప్ప , బీఎస్పీ నాయకులు కొక్కుగౌతమ్, సురేష్, శ్రీనివాస్ , బాలరాజు పాల్గొన్నారు.



ఘనంగా లక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బోయలుగుండె గ్రామంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వామి వా రి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి నాయ కులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘ నంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ జాతర శుభాకాంక్షలు తెలిపారు. తెలం గాణ సంస్కృతీ, సాంప్ర దాయా లను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం జాతరలు, దేవర ఉత్స వాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుం దని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మె లిసి జరుపుకునే పండగ ప్రతి ఇంట్లో సంతోష వాతావరణం కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి ఆశీస్సు లతో ఈ సంవత్సరం రైతులకు, అన్ని ప్రజలకు అన్ని రకాల వ్యాపారాలు దిన దిన గద్వాల నియోజకవర్గం అభి వృద్ధి చెందాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవిం చాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హను మం తు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ విజ య్ , మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, నాయకులు రామా ంజనేయులు, ఉరుకుందు, మోహన్ గౌడ్, యుగ ంధర్ గౌడ్, వీరేష్‌గౌడ్, బసవరాజుగౌడు, రాజాప్ప గౌడ్, రామకృష్ణ నాయుడు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సౌరమ్మవ్వ విగ్రహ ఊరేగింపు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో సౌరమ్మవ్వ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు తీసుకువచ్చిన నూతన విగ్రహాన్ని గ్రామంలోని చెరువు కట్ట నుంచి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. సౌరమ్మవ్వ దేవాలయంలో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగాతఈ విగ్రహానికి గ్రామస్తులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలోని విద్యాప్రదిష్ట చేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామం నుంచి విగ్రహానికి మహిళలు బాలికలు కంచార్తులతో కోలాటంతో భజనతో పాటలతో విగ్రహాన్ని ఊరేగించారు. మొదటి రోజు నీటిలో ఉంచారు. రెండవ రోజు దాన్యంలో , మూడవరోజు ప్రతిష్టిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.